# చెన్నూరులో రేషన్ షాపు తనిఖీ సబ్ కలెక్టర్ సమీక్ష



**కల్లూరు, ఏప్రిల్ 0 5, ప్రజాజ్యోతి:** కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామంలో ఉన్న ఫెయిర్ ప్రైస్ షాప్ ను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, దుకాణంలో సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, రేషన్ కార్డుదారులకు అందుతున్న సేవలను సమీక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర వస్తువులు అర్హులైన లబ్ధిదారులకు సమయానికి, నాణ్యతతో అందుతున్నాయా అనే విషయాలను పరిశీలించారు. పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఎటువంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దుకాణ నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 6 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 4






# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవ

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

లను కొనియాడారు. దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రక్షణ శాఖ మంత్రిగా గాని, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా, ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయనని డిప్యూటీ సీఎం ప్రశంసించారు.సామాజిక మార్పు కోసం అవిరళ కృషి, దేశంలో


మిగతా 2 లో...


# మధిర రోడ్డు మినీ ఆర్టీసీ బస్టాండ్ తీయవద్దు అంటున్న ప్రయాణికులు



**కల్లూరు, ఏప్రిల్ 05, ప్రజాజ్యోతి :** కల్లూరు పట్టణం మధిర రోడ్డు కూడలి లో గల ఆర్టీసీ బస్టాండ్ తీయవద్దని ప్రయాణికులు కోరుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా నీడనిస్తుందని ప్రయాణికులకు అంటున్నారు.శ్రీ రాజ్యలక్ష్మి మెగా సూపర్ మార్కెట్ యాజమాన్యం నిర్మించిన బస్ షెల్టర్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. బస్ షెల్టర్ తీయటం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ప్రయాణికులు చెబుతున్నారు. వర్షం వచ్చినా దీని కింద తలదాచుకొని బస్సులో ఎక్కి ప్రయాణం చేస్తున్నామని, వేసవికాలంలో మంచినీళ్ల సౌకర్యం కూడా కల్పించడం దాహార్తులకు దాహం తీర్చుతుందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్ షెల్టర్ తీసివేయొద్దని ప్రయాణికులు కోరుతున్నారు.

# బాబు జగజ్జివన్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర


2 లో...




# చెయ్యి ఎత్తినా ఆపని బస్సు...

## ఆగ్రహించిన ప్రయాణికులు.




- **బస్సు కు బైక్ అడ్డం పెట్టి నిరసన**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:** చెయ్యి ఎత్తినా బస్సు ఆపకుండా వెళ్లటంతో ప్రయాణికులు అగ్రహించి...గొడవకు దిగారు...బైక్ బస్సు కు అడ్డం పెట్టి నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ ఆర్టీసీ డిపో బస్సు ఆదివారం కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న బస్సు డ్రైవర్ తో వాగ్వివాదం కు దిగారు. నేలకొండపల్లి మండల కేంద్రం వద్ద స్టేజీ వద్ద ఆపకుండా వెళ్లటంతో ప్రయాణికులు అగ్రహం వ్యక్తం చేశారు. బస్సు కోసం కొంత దూరం పరుగెత్తారు. అయినప్పటికీ ఆపకుండా వెళ్లటంతో కొంత మంది ప్రయాణికులు బైక్ పై వెళ్లి బస్సు కు అడ్డంగా బైక్ ను పెట్టి నిరసన వ్యక్తం చేశారు. డ్రైవర్ తో గోడవ కు దిగారు. ఎర్రటి 'ఎండలో బస్సుల కోసం ప్రయాణికులు నిలబడి ఉన్నప్పటికీ ఆపకుండా పోవటం పై మండిపడ్డారు. ప్రయాణికులు డ్రైవర్ తో వాగ్వివాదం కు దిగన తరువాత ప్రయాణికులు బస్సు ఎక్కారు. ఎర్రటి ఎండలో బస్సుల కోసం అవస్థలు పడుతున్నామని ఆర్టీసీ అధికారులు బస్సుల పై పర్యవేక్షణ కరువైందని ప్రయాణికులు వాపోయారు.